ఆపదమిత్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం హసన్‌పర్తి మండలం రామారం సమీపంలోని సహవికాస భవనంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో సేవలను అందిం చేందుకు ఎంపిక చేసిన ఆపదమిత్ర వాలంటీర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్నిజిల్లా అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఆపద మిత్ర వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు, విపత్తుల నిర్వహణ అంశాలను ఆపదమిత్ర వాలంటీర్లు అందించే సేవల గురించి అవగాహన కల్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి, మామిడి భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, హనుమకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి నాగరాజు, పరకాల అగ్నిమాపక అధికారి రాజేంద్రం, జిడబ్ల్యూఎంసీ డీఎఫ్‌వో శంకర్ లింగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్య పేరును ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారు. బుధవారం ఉదయం నుండి వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఈ టికెట్‌ను ఆశించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్‌కు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో జనగామ మండలం పెంబర్తి వద్ద బీజేపీ నేతలు అడ్డుకుని ఎర్రబెల్లి వాహనం నుండి అరూరిని దింపారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం బీజేపీ నేతలకు నచ్చజెప్పి అరూరి మాజీ మంత్రి ఎర్రబెల్లి వెంట హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సాయంత్రం ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో మాజీ సీఎం కేసీఆర్ చర్చలు జరిపిన అనంతరం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య పేరును అధికారికంగా ప్రకటించారు. సమావేశం అనంతరం అరూరి తనను బీజేపీలోకి ఆహ్వానించిన విషయం వాస్తవమేనని పార్టీశ్రేణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని చెప్పానన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు బీఆర్ఎస్‌లోనే ఉండాలని చెప్పడంతో మా నేతలతో హైదరాబాద్‌కు వెళ్లానని తనను ఎవరు కిడ్నాప్ చేయలేదని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి తన మద్దతు ఉంటుందని చెప్పారు.

బల్దియాలో రెవెన్యూ సమస్యల పరిష్కార మేళా

నవతెలంగాణ-వరంగల్



బల్దియాలో నిర్వహించిన పన్నుల (రెవెన్యూ) సమస్యల పరిష్కార మేళాలో కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబంధించి 5 ఖాజీ పేట సర్కిల్ పరిధినకు సంబంధించిన 6 దరఖాస్తులు మొత్తం 11 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతి బుధవారం బల్దియా ప్రధానకార్యాలయంలో పన్నుల మేళా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటి నిర్మాణం పన్ను, ఇంటి పన్ను సవరణ, ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు, ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్‌లు అనిల్, హబీబొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిని శుభ్రం చేసిన అధికారులు, సిబ్బంది

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై వచ్చిన 'మందు బాబులకు అడ్డాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం' అనే శీర్షికన 'నవతెలంగాణ' దినపత్రిలో ప్రచురించిన కథనానికి పీహెచ్‌సీ అధికారులు స్పందించారు. డాక్టర్ అర్చన ఆసుపత్రి ఆవరణంలో అట్టపెట్టలతో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో తొలగించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పీహెచ్‌సీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు చొరవ తీసుకొని రాత్రి వేళలో పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి సిహెచ్ఓ. మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యాసంగి సాగు ప్రశ్నార్థకం..





- వెయ్యి ఎకరాల పంటకు.. పొంచి ఉన్న సాగునీటి ముప్పు
- మాధన్నపేటలో అడగంటుతున్న నీరు..
- కొరవడిన సాగునీటి ఇంజనీర్ల ముందస్తు చర్యలు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు..
- దేవాదుల నీటిని విడుదల చేయాలని డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్ద చెరువు కింద యాసంగి సాగు ప్రశ్నార్థకంగా మారింది.. యాసంగి తైబందీ ఖరారు చేసే నాటికి ఆశాజనకంగా ఉన్న చెరువులోని నీరు రోజు రోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో తగ్గుముఖం పడుతుంది.. చెరువులో తైబందీకి సరిపడా నీరుందని ఆశతో రైతులు దాదాపు వెయ్యి ఎకరాల ఆయకట్టులో పంటను సాగు చేశారు. 14అడుగుల నీటి మట్టం కాస్తా 7అడుగులకు పడిపోతూ వచ్చింది. రాబోయే 40రోజుల్లో చెరువులో నీరు పూర్తిగా అడుగంటి పోయే పరిస్థితి ఉంది. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట చేతికి రాదోమేననే భయం రైతులను వెంటాడుతుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి దేవాదుల ఎత్తిపోతల ద్వారా చెరువును రంగయ చెరువు నుంచి మాధన్నపేట చెరువులోకి నీటి విడుదల చేసి పంటను కాపాడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

దేవాదుల నీరే ప్రత్యామ్నాం..!

మాధన్నపేట పెద్ద చెరువు కింద సాగు చేసిన యాసంగి పంటకు సరిపడా నీరందడానికి దేవాదుల ఎత్తిపోతలే ప్రత్యామ్నాంగా కన్పిస్తుంది. 17.5అడుగుల నీటి సామర్థ్యం కలిగిన పెద్ద చెరువులో డిసెంబర్ నాటికి 13అడుగుల నీరు నిల్వగా ఉంది. డిసెంబర్ 18న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఇంజనీరు అధికారులు 850 ఎకరాల ఆయకట్టు తైబంది ఖరారు చేశారు. పెద్ద కాల్వ కింద చెరువు మొదటి నుంచి చిమ్మనేని బుర్ర వరకు 220 ఎకరాలు, నెక్కొండ రోడ్డు సంద్రవ కాల్వ నుంచి పుట్టల పంపు కల్వర్టు వరకు 630 ఎకరాలు నిర్ణయించిన తైబందితో పాటు మరో 150 ఎకరాలు అనాధికారికంగా సాగు చేసినట్లు తెలుస్తుంది. దాదాపు వెయ్యి ఎకరాల మేరకు సాగైన వరి పంటకు సరిపడా నీరందుతుందని రైతులు నమ్మకంతో ఎదురు చూశారు. తీరా చెరువులో ప్రస్తుతం నీటి మట్టం 7.5అడుగులకు పడిపోయింది. నిర్ణయించిన ఆయకట్టుకు రాబోయే 40 రోజుల పంట కాలం ముగిసే నాటికి సాగు నీరు అందే పరిస్థితి కాన్పించడం లేదు. మాధన్నపేట చెరువును దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకు అనుసంధానం చేశారు. ప్రతి యేటా యాసంగి సాగుకు నీటి విడుదల చేయడానికి రంగయ చెరువును ఎత్తిపోతల ద్వారా నింపి మత్తడి ద్వారా వాగు మార్గంలో మాధన్నపేట పెద్ద చెరువులోకి నీటి విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. కిందటి యాసంగిలో ఇదే విధంగా దేవాదుల నీరును విడుదల చేసి సాగు నీరందించారు. ఈ సారి రంగయ్య చెరువు నుంచి నీటిని విడుదల చేయడం కష్టతరంగా మారింది. దేవాదుల నీటిని నేరుగా మత్తడి వరకు మళ్లించి నల్లమాటులోకి విడుదల చేస్తే మాధన్నపేటకు వాగు ద్వారా నీరందే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

రంగయ చెరువు శిఖం పంట ముంపుతో నిలిచిన దేవాదుల నీరు..

వానాకాలం పంట ముగిసే నాటికి రంగయ చెరువు అడుగంటింది. ఇటీవల ఈ చెరువులోకి దేవాదుల ఎత్తిపోతల ద్వారా 15 అడుగుల నీటిని విడుదల చేశారు. 800 ఆయకట్టులో ఈ ప్రాంత రైతులు వరి పంటను సాగు చేశారు. నిబంధనల ప్రకారం 17 అడుగుల నీటిని పూర్తి స్థాయిలో నింపుతూ మత్తడి ద్వారా సమీప నల్లమాటులోకి విడుదల చేయాల్సి ఉంది. అక్కడి నుంచి 20 కిలో మీటర్ల నిడివి కలిగిన వాగు మార్గం ద్వారా 8చెక్ డ్యామ్‌లు నిండుకొని మాధన్నపేట చెరువులోకి నీరు చేరాల్సి ఉంది. ఇదిలా ఉంటే రంగయ చెరువు శిఖంలో 200 ఎకరాలకు పైగా రైతులు వివిధ పంటలను సాగు చేశారు. చెరువును పూర్తి స్థాయిలో నింపుతూ మత్తడి ద్వారా నల్లమాటులోకి విడుదల చేసినట్లయితే శిఖంలో సాగు చేసిన పంటలు మునిగిపోయే ప్రమాదం ఉందని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఈ కారణంగా సాగు నీటి ఇంజనీరు అధికారులు 15 అడుగుల మేరకే నింపి నిలుపుదల చేశారు. దేవాదుల ఎత్తిపోతల ద్వారా రంగయ, మాధన్నపేట చెరువుల కింద యాసంగి సాగుకు నీరందించడానికి ముందస్తూ ప్రణాళికలు రూపొందించినా అందుకనుగుణంగా ఇంజనీరు అధికారులు స్పందించలేదు. చెరువు శిఖంలో సాగును ముందే నిలుపుదల చేసే చర్యలు చేపడితే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ఆయకట్టు రైతులు అభిప్రాయపడుతున్నారు. దేవాదుల నీటిని విడుదల చేస్తామని ప్రకటించగా రైతులు నిర్ణయించిన తైబంధిలో ఎంతో నమ్మకంతో వరి పంటను సాగు చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మాధన్నపేట చెరువు కింద సాగు చేసిన పంటకు నీరందకుండా పోయి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే సాగు నీటి నీటిని మాధన్నపేట చెరువులోకి దేవాదుల ఎత్తిపోతల ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి నీటిని విడుదల చేసి పంటను కాపాడాలని రైతులు సర్వత్రా కోరుతున్నారు.

ఆయకట్టుకు సరిపడా నీటిని విడుదల చేయాలి : చిలువేరు కుమారస్వామి, ఆయకట్టు రైతు



మాధన్నపేట చెరువులోకి దేవాదుల నీటిని విడుదల చేస్తామని అధికారులు చెప్పారు. యాసంగిలో నిర్ణ యించిన తైబందికి సరి పడా నీరందు తుందని పంటను సాగు చేశాం. చెరువులో రోజంటికి నీరు అడుగంటుతుంది. రాబోయే 40రోజుల పాటు పంటకు నీరు అందుతే పంట చేతికొస్తుంది. లేకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. వెంటనే ఎమ్మెల్యే, అధికారులు స్పందించాలి. దేవాదుల నీటిని విడుదల చేసి పంటను కాపాడాలి.

మానవాళి మహోన్నత శక్తిగా ఎదగాలి

- ఫాతిమా మాత పండుగలో కార్డినల్ పూల ఆంతోని

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మానవాళి మహోన్నత శక్తిగా ఎదగాలని హైద్రాబాద్ అగ్ర పీఠాధిపతి మహా శ్రేష్ఠ కార్డినల్ పూల ఆంతోని అన్నారు. బుధవారం ఫాతిమా మాత పండుగలలో భాగంగా ఉదయం 9 గంటలకు ఫాతిమా కెథడ్రల్ దేవాలయ ప్రాంగణంలో కృతజ్ఞతాబలి పూజను ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మానవాళి మనుగడకు భక్తి భావం, ప్రేమ, సోదరభావం అలవర్చుకోవాలన్నారు. మనలోని మంచి మనస్సు, మానవత్వం బహిర్గతమవుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రార్థనా భావాన్ని పెరగాలన్నారు.



ఫాతిమా మాత ఆదర్శనీయురాలు : ఎమ్మెల్యే నాయిని

ఫాతిమామాత మనందరికీ ఆదర్శనీయురాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి న్నారు. ఫాతిమా మాత పండుగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఫాతిమా చర్చిని అభివృద్ధి చేయాలి : అబూ బాకర్

ఫాతిమా మాత చర్చి చరిత్ర అందరికీ తెలిసేలా టూరిజం కింద అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ అబూ బాకర్ కోరారు. ఫాతిమా మాత పండుగ సందర్భంగా కార్డినల్ పూల ఆంతోని, బిషప్ ఉడుమల బాల, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

కార్డినల్‌కు ఘన సన్మానం

కార్డినల్ పూల ఆంతోనిని వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల, ఫాతిమా కెథడ్రల్ విచారణ కమిటీ కౌన్సిల్ బి.దయాసాగర్ బృందం గజమాల వేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కార్డినల్ పూల ఆంతోనిని, బిషప్ ఉడుమల బాలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు టామి, కె. కిరణ్, శౌరీలు, సుధీర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జి.సుమ, జ్యోత్స్న, ఫాదర్లు, సిస్టర్లు, విశ్వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముగిసిన ఉత్సవాలు

ఫాతిమా మాత మహోత్సవాలను బుధవారం సాయంత్రం పూజ అనంతరం ఫాతిమా మాత పండుగ జెండాను దించి ముగిసినట్లు ప్రకటించారు. సాయంత్రం ఫాతిమా కెథిడ్రల్‌చర్చిలో దివ్యబలిపూజను ఫాదర్ అజిత్ సమర్పించారు. అనంతరం ఫాతిమామాత తేరును క్యాండిల్స్ ప్రదక్షిణతో చర్చిచుట్టు తిరిగిన తరువాత పండుగ జెండానుదించి ఉత్సవాలు ముగిసినట్లు ప్రకటించారు. వేలాది మంది విశ్వాసులు ఫాతిమా కెథిడ్రల్‌లో ఫాతిమా మాతను దర్శించుకొని ప్రార్థనలు చేశారు.

ఎన్నికల సంఘం నియామావళి పాటించాలి

నవతెలంగాణ-వరంగల్



ఎన్నికల సంఘం నియమావళిని పాటించాలని జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయుబ్‌అలీ, జిల్లా ఎంసిసి నోడల్ అధికారి బాలకృష్ణ, ఎంసీఎంసి సభ్యులు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్‌లు పేర్కొన్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ ఐఎంఏ హాల్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన, శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో త్వరలో జరిగే లోకసభ ఎన్నికల్లో ఎంసీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియాలో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో 24X7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుందన్నారు. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యుట్యూబ్ ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అతిక్రమించినచో సంబంధిత వ్యక్తులు,మీడియాపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలింగ్‌కు ఒక రోజు ముందు, పోలింగ్‌రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సిఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి ప్రచురించాలని వివరించారు. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసి, సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెండు రవీందర్, సోషల్ మీడియా సభ్యులు విష్ణువర్ధన్, మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

- ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన దంతాల శ్యామ్ భాగ్యల సొంతింటి కలను నెరవేర్చుటకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి పాల్గొని భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఇడునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, చల్లా పాపిరెడ్డి, మెరుగు విజయ్, బొమ్మరమైన రమేష్, ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను, ఇదినూరి దిలీప్, రామారపు రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బట్టలు, పారిశుధ్య భద్రత సామాగ్రిని అందజేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మున్సిపల్ కార్మికుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణాన్ని పరిశుభ్రతగా చేయడంలో కార్మికులు శ్రమిస్తున్నారని వారందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బీ.శ్రీనివాస్, కౌన్సిలర్‌లు రాయిడి కీర్తి, రామసహాయం శ్రీదేవి, మహ్మద్ పాషా, ఎలకంటి విజయ్‌కుమార్, ఓర్సు అంజలి, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య, సానిటరీ ఇన్సిపెక్టర్ నాగరాజు, ఏఈ పీ.శాంతి స్వరూప్, జేఏవో రజనీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎకనామిక్ రిహబిలిటేషన్ స్కీమ్ కింద 8 మందికి చెక్కులను, 4జీ స్మార్టు ఫోన్‌లను అందజేశారు. సీడీపీవో ఏ.రాధిక, ఏసీడీపీవో శ్రీదేవి, యుడీసీ అలీ, ఎల్‌డీసీ రమ, సూపర్‌వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-వరంగల్



రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో డీఆర్‌ఓ శ్రీనివాస్‌తో కలసి రంజాన్ పర్వదినం నేపథ్యంలో ఇంచార్జి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సౌజన్య అధ్యక్షతన జరిగిన సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ముస్లిం మతపెద్దలతో పండుగ నిర్వాహణ ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులు, ఈద్గాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు తగినంత లైటింగ్, పటిష్ట పారిశుధ్యం చేయాలన్నారు. పోలీసు, జిడబ్ల్యూఎంసి, ఇతరశాఖల సమన్వయంతో పండుగ నిర్వహణ ఏర్పాట్లను చేయాలన్నారు. ఈసందర్భంగా ముస్లింపెద్దలు ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర అనీస్ ఉర్ రషీద్, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఏసీపీలు నందిరామ్‌నాయక్, సీఎంహెచ్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన గువ్వాడి మోహన్‌రావు ఇటీవల కాలంలో మృతి చెందగా కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాల కిషోర్ రెడ్డి అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమా గాని సౌజన్య, కందికొండ రాజకుమార్, తోట కమలాకర్, తిప్పారపు శ్రీనివాస్, తుమ్మనపల్లి బాబు రావు, రఘుశాల శ్రీని వాస్, థామస్, సతీష్, శ్రీనివాస్, చందర్‌రావు, శివాజీ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, రైల్వే, జీఆర్పీ, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మత్తు పదార్థాల నియంత్రణపై ఆయా శాఖల అధికారులతో నెలవారి సమీక్ష సమావేశాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ బారీ మాట్లాడుతూ ప్రతినెల రెండో బుధవారం నార్కోటిక్ కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.

ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, రైల్వే, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సమావేశంలో డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జెడి రవీందర్‌సింగ్, లా కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్, రైల్వే, జీఆర్పీ, టీఎస్ న్యాబ్ అధికారులు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

విధ్వంస రాజకీయాలు మానుకోండి

- అభివృద్ధి చేసి చేతల్లో చూపండి... కూల్చివేతల్లో కాదు



నవతెలంగాణ-హన్మకొండ

కాంగ్రెస్, బీజేపీ నేతలు విధ్వంస రాజకీయాలు మానుకోవాలని గ్రేటర్ వరంగల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు అన్నారు. బుధవారం హన్మకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో వేల కోట్ల నిధులతో అభివద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈక్రమంలో వడ్డేపల్లిలోని ముదిరాజ్ వాడలో రోడ్ వైడనింగ్ కోసం రూ.45 లక్షల నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయగా, గుర్తు తెలియని నిందితులు ధ్వంసం చేయగా శిలాఫలకం ఉన్న దగ్గర కాంగ్రెస్ పార్టీ వారు ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ దుశ్చర్యకు కాంగ్రెస్ పార్టీ వారే పాల్పడరనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. శిలాఫలకాన్నిధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ నేతలు నిధులు తీసుకొచ్చి, అభివద్ధి చేసి చేతల్లో చూపాలని, కూల్చివేతల్లో కాదని అన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని పశ్చిమ నియోజకవర్గ అభివద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, దాస్యం వినయ్ భాస్కర్‌లు తెచ్చిన నిధులకే నేడు శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే వరంగల్ అభివద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలన్నారు. కాగా శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీ, మున్సిపల్ కమిషనర్, హనుమకొండ ఏసీపీని వారు కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజ్, బీఆర్ఎస్ నాయకులు నయీముద్దీన్, పులి రజినీకాంత్, దువ్వ కనకరాజ్, ఖలీల్, శ్రీకాంత్ చారి, కళ్యాణ్, ప్రభు, చిన్నా, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

డీయస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ అధికారి బి.నిర్మల తెలిపారు. బీ.ఈడి పూర్తి చేసిన ఎస్సీ నిరుద్యోగులకు షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం అధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ ద్వారా షెడ్యూల్డ్ కులాల 100 మంది అభ్యర్థుల రెండు మాసాలపాటు ఏప్రిల్ 3నుంచి జూన్2 వరకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దరఖాస్తు ఆన్లైన్ ద్వారా మాత్రమే చేసుకోవలెను. tsstudycircle.co.in వెబ్ సైట్ నందు ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డైట్ లేదా బి.ఎడ్ ఉత్తీర్ణులై ఉండాలి. టెట్ లో కూడా ఉత్తీర్ణులై ఉండాలి అని షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ అధికారి బి. నిర్మల తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి ఆర్టీసీ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-దామెర



అడవిపందుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఆర్టీసీ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన దామెరమండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆర్‌టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న దామెరకు చెందిన మేరుగు సంపత్ (48) పనుల నిమిత్తం స్థానిక రైతు పోతుల కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో నుండి వెళుతున్న క్రమంలో అడవి పందుల బారినుండి మొక్కజొన్న, మునగ, కూరగాయ పంటలను రక్షించుకోవడానికి అమర్చిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య రేణుక కూతురు కుమారుడు ఉన్నారు. పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

బేగంపేట, రామాంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఓ ప్రకటన లో తెలిపారు. హనుమకొండ జిల్లా లోని నిరుపేద గిరిజన విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను గిరిజన విద్యార్థులను (3 బాలుడు , 3 బాలికలు) ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవని వాటిని లక్కీ డిప్ ద్వార ఎంపిక చేస్తారని తెలిపారు. అర్హత , ఆసక్తి గల పేద గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తులన సంబంధిత ధృవీకరణ పత్రాలతో హనుమకొండ, జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల16 న సాయంత్రం 5 గంటలలోపు సమర్పించవలెనని తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబందిత ధృవీకరణ పత్రాలు సమర్పించుకున్న విద్యార్థులు జిల్లా కలెక్టర్ హనుమకొండ జిల్లా కార్యాలయములో లాటరి పద్ధతి ద్వార ఎంపిక చేయబడునని తెలిపారు. దరకాస్తు ఫారములు హనుమకొండ, జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో లభిస్తాయన్నారు.

బీసీలకు కార్పొరేషన్ల ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-హన్మకొండ

బీసీల సమగ్ర అభివద్ధి, సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించడం హర్షణీయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గత ప్రభుత్వం బిసి, ఎస్సీ ,ఎస్టీ ,బడుగు బలహీన వర్గాలఎడలనిర్లక్ష్యంగావ్యవహరించిందని , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలుపరుస్తున్నందుకు ముఖ్యమంత్రికి, బీసీ సంక్షేమశాఖ మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్పొరేషన్లు అన్నింటికీ తక్షణమే పాలక మండలిలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల వారందరి అభివద్ధికి సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు వడ్లకొండ వాస్తవ్యులు కరిమిళ్ళ పద్మ-దుర్గారావు దంపతుల కుమారుడు అశ్విన్ కుమార్-ఝాన్సీ తమ వంతు సహాయంగా విరాళం రూ.50,116లు అందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం 58వ, 60వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. 58వ డివిజన్‌లో ఎన్‌జీవో స్ కాలనీలో రూ. 40.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, లక్ష్మి నగర్‌లో రూ.15.90 లక్షలతో డ్రైన్, సిసి రోడ్డునిర్మాణం, రూ. 12.50 లక్షలతో ముది రాజ్ స్మశాన వాటిక నిర్మాణానికి, 60వ డివిజన్‌లో ఐ లవ్ వడ్డేపల్లి ఫౌంటెన్‌ను, ముస్లిం ఏరియాలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేసారు. అనంతరం డివిజన్‌లో పలువురు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా రాజేందర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆరిఫ్, ఇమ్రాన్, సతీష్, శివ, భూక్యా నరేష్, రవి, అక్మల్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకొనడం జరిగిందని వాటిని పరిష్కరించడమే తనధ్యేయమని అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొహమ్మద్ అజీజ్‌ఖాన్, డివిజన్ అధ్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, అనుకొటి పున్నమ్, నాగరాజు, శ్రవణ్, బంక సంపత్‌యాదవ్ తాళ్ళపల్లి విజయ్, మహమ్మద్ ముస్తాక్‌నేహాళ్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, వెంకటేశ్వర్లు,నాగేశ్వర్‌రావు, జాషువ,మురళి,లలిత భాస్కర్, అహ్మద్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు టీఎన్జీఓస్ ఘన సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్ర పీఆర్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను ములుగులో టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తారని ఉద్యోగులకు సంబంధించిన సమస్యలన్నీ ముఖ్యమంత్రి త్వరలోనే పరిష్కరిస్తారని పేర్కొంటూ తమ ప్రభుత్వం ఎంప్లాయ్ ఫ్రెండ్లీ అని రాష్ట్ర అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ఉద్యోగులంతా కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్,రాష్ట్ర నేతలు కత్తి రమేష్,లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో అవినీతిని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడతారా ?

- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా పరిధిలోని బిసి స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్‌లో అవినీతిఅక్రమాలు జరుగుతున్నాయని, ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేసి సంబంధిత బీసీ సంక్షేమశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే హాస్టల్‌వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడు భాషబోయిన సంతోష్ పై ఎస్సీ, స్టీ అట్రాసిటీ కేసు పెట్టి కొంతమంది వ్యక్తులతో ఫోన్ చేయించి భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడటం సమంజసం కాదని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. బుధవారం బాలసముద్రంలో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ పేద దళిత, గిరిజన అట్టడుగు వర్గాల రక్షణకు ఉపయోగించాల్సిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను అవినీతి ,అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి హాస్టల్ వార్డెన్ ఉపయోగించు కోవడం శోచనీయమని ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌ను అడ్డుపెట్టుకొని ఎంతటి అవినీతి అక్రమాలకైన పాల్పడవచ్చునా ? అని ఆయన ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి హాస్టల్ వార్డెన్ దళిత, గిరిజన వర్గాలకు వజ్రాయుధం లాంటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును మిస్యూజ్ చేస్తున్నారని ఇలాంటి వారికి వ్యతిరేకంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన, వామపక్ష విద్యార్థి సంఘాలు ఉద్యమించాలని కోరారు. భాషబోయిన సంతోష్‌పై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పై సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరపాలని కోరారు.

ఇప్పటికైనా హాస్టల్ లో జరుగుతున్న అవినీతిపై హాస్టల్ వార్డెన్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు విచారణ చేయాలన్నారు. దళిత,గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం, విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం నిస్వార్థంగా, నిజాయితీగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు భాష బోయిన సంతోష్ పై అక్రమంగా నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పుట్ట లక్ష్మణ్ కోరారు.

తహశీల్దార్ రజినీ ఇంట్లో ఏసీబీ సోదాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహశీల్దార్ రజిని ఇంటిపై బుధవారం హన్మకొండలోని ఎమ్మార్వో రజిని ఇంట్లో, ఆమె బంధువుల ఇళ్లలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులను కూడా పెట్టారని వచ్చిన ఫిర్యాదుతో సోదాలు నిర్వహించారు. ఎమ్మార్వో రజిని గతంలో హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండలం ఎమ్మార్వో గా పని చేసినారు.

టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్‌గా దీపక్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

టీపీసీసీ సోషల్ మీడియా హన్మకొండ జిల్లా కో-ఆర్డినేటర్ గా కేతిడి దీపక్ రెడ్డి ని నియమిస్తూ బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిపార్టుమెంటు రాష్ట్ర కో-ఆర్డి నేటర్ నవీన్ పెట్టెం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించి, ఎల్లా వేళలా అండగా ఉన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్‌కు నిప్పు



నవతెలంగాణ-శాయంపేట

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్ల కిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టారు. మండలంలోని మాందారిపేట, గోవిందాపూర్ గ్రామాల మధ్య ప్రధానరోడ్డు కిరువైపులా అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు ఏపుగా ఎదిగాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడడంతో మంటలు వ్యాపించి అవెన్యూ ప్లాంటేషన్లో నాటిన మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేసవిలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-డెస్క్



ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మీది నుండి జారి క్రిందపడి మహిళ మృతి చెందిన సంఘటన వేలేరు నుండి గొల్లకిష్టంపల్లి వెళ్లే రహదారిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గొల్లకిష్టంపల్లికి చెందిన బండారి చంద్రభాగ భర్త గౌరయ్య లైట్ 65 సంవత్సరాలు వయస్సు గల మహిళ ద్విచక్ర వాహనంను లిఫ్ట్అడిగి వాహనం మీద వెనకాల కూర్చుని వేలేరు నుండి గొల్లకిష్టంపల్లికి వెళుతుండగా తన చీర కొంగు టూవీలర్ చక్రంలో విరుక్కొని జారీ కింద పడి మతి చెందినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పశువైద్యాధికారుల సంఘం జిల్లా కమిటీ

నవతెలంగాణ-గీసుగొండ

పశు వైద్యాధికారు ల సంఘం జిల్లా అధ్యక్షుడుగా మండల కేంద్రంలోని వెటర్నరీ హాస్పటల్లో విధులు నిర్వహిస్తున్న వడ్డేపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వీ.రాజు,ఉపాధ్యక్షులుగా డాక్టర్ వి.సోమశేఖర్, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ ఝాన్సీ, ట్రెజరర్‌గా డాక్టర్ రాజేందర్, డాక్టర్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

జాతీయ ఉపాధిహామీ పనులను విస్తరించాలి : వ్యకాస



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ ఉపాధిహామీ పథకం పనులను విస్తరించి కూలీలకు పని భద్రత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం కార్యాలయం లో జిల్లాఅధ్యక్షులు నమిండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించిన వ్యకాస జిల్లాస్థాయి సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కేంద్రంలోని బీజేపీప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రతియేటా నిధుల కేటాయింపుల్లో కోత విధించడం ద్వారా కూలీలకు పనిదినాలు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కో గ్రామంలో రెండు గ్రూపులకుమించి పని కల్పించడం లేదన్నారు. దాదాపు గ్రామానికి 50గ్రూపులకు చెందిన కూలీలు పని లేకుండా ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం ఉపాధి హామీ పనులను గ్రామాల్లో విస్తృతపరిచి వ్యవసాయ కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. కేంద్రం పనులు కల్పించకపోగా జాబ్‌కార్డులను తొలగించి పనిఅడగకుండా చేసిందన్నారు. పరిమితసంఖ్యలో కల్పించిన పనికి రూ. 100లకు మించి వేతనం ఇవ్వడం లేదని, నేషనల్ ఫోటో మానిటరీ సిస్టమ్ తీసుకొచ్చి పనిచేసే కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మరో వైపు మున్సిపల్ పరిధిలోకి విలీనగ్రామాలకు చెందిన కూలీల జాబ్ కార్డులను రద్దు చేయడం వల్ల పనులు దొరక్క ఆర్థికలితో అల మటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి విలీన గ్రామాల కూలీలకు జాబ్‌కార్డులను అందజేసి ఉపాధి పనులను కల్పించాలన్నారు. ప్రతి యేటా పనిముట్లను అందజేయాల్సి ఉందని ఈ పదేండ్లలో ఇవ్వడమే మానేసిందన్నారు. పనిముట్లు లేకపోతే కూలీలుపనులు ఎలాచేస్తారో చెప్పాలన్నారు. వేసవిలో మార్చి నెల నుండి మే నెల వరకు సమ్మర్ అలవెన్స్‌ల కిం దవేతనాలు పెంచాల్సి ఉందన్నారు.కూలీలందరికి పనిదినాలను పెంచడానికి ప్రతి ఊరికో చెరువును ఎంపిక చేసి పూడిక తీత పనులకు నిధులను కేటాయించాలని సూచించారు. రోజు వారి రూ.600ల వేతనం కల్పించాలన్నారు. పని ప్రదేశంలో చనిపోయిన కూలీలకు చెందిన కుటుంబానికి తక్షణసాయం కింద ఎంపీడీవో రూ.5 వేలు అందజేసి రూ.50వేలు ఇచ్చిఆదుకోవాలన్నారు. సహజ మరణంపై రూ.5లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాల న్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే స్పందిం చకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో వ్యకాస నాయకులు గౌతం, చేరాలు, మొగిలి, పసునూరి సుజాత, నర్సక్క, రవీందర్, మల్లేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికి ఇండ్లు మంజూరు చేస్తాం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధ వారం 23వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆరు గ్యారెం టీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ఇప్పటికే ఉచిత బస్సు రవాణా సదుపాయం, 200ల యూనిట్‌ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంటగ్యాస్ అందజేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇంది రమ్మ ఇండ్లను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, పెండెం రామానంద్, వేముల సాంబయ్య, బత్తిని రాజేందర్, మాదాసి రవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని విశ్వనాధపురం గ్రామంలో ఐటీడీఏ ఏటూరునాగారం నిధుల నుంచి రూ. 20 లక్షల రూపాయలతో డ్రైనేజీ అంగన్‌వాడీ భవన మరమ్మత్తుల పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎంపీపీ బీమగాని సౌజన్య ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సహాయక ఇంజనీర్ రవి నాయక్, పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు చాడ కొమురారెడ్డి, ఆకుల రుద్రప్రసాద్, వాంకోడత్ బద్ర నాయక్, కూసం రమేష్, నాగారం స్వామి, జావేద్‌పాషా, మూడు నర్సింహ, దూలం వెంకటేశ్వర్లు, చళ్ల భద్రినాయక్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

31 మార్చిలోపు భూసేకరణ పూర్తి చేస్తాం : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

31 మార్చిలోపు భూసేకరణ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ల్యాండ్ అక్విజేషన్ పైన ఢిల్లీ నుంచి క్యాబినెట్ సెక్రెటరీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు పాల్గొని భూసేకరణ పైన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివద్ధి పనులు ఎన్‌హెచ్ 163 వరంగల్ నుండి ఖమ్మం, అలాగే కాజీపేట్ నుండి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులు 31 మార్చి లోపు పూర్తి చేస్తామని, అలాగే నేషనల్ హైవే, రైల్వేకి సంబంధించి భూ సేకరణలో అవార్డ్ పాస్అయిన దాదాపు 30 మంది లబ్ధిదారులకు సంబందించిన రూ.3 కోట్లు వారి బ్యాంక్ ఖాతా ద్వారా సంబంధిత లబ్దిదారుల ఖాతా ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సంధ్యారాణి, ఆర్డీవో నర్సంపేట కృష్ణవేణి, ల్యాండ్ అక్విజేషన్ తహశీల్దార్ చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డిఎఫ్‌లో పాదపూజ కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆర్‌డిఎఫ్ రోళ్ళకల్ హైస్కూల్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులందరూ తమ పిల్లలను అక్షింతలతో ఆశీర్వదించి హాల్‌టికెట్స్ ను వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో బాగంగా పదవ తరగతి తల్లిదండ్రులలో ఒకరైన బి.నరేందర్ విద్యార్థులదరికి ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు వారికి కావలసిన మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇ.రమేష్, జె.బాలరాజు, ఎ.రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీసీ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్‌గా లక్ష్మి

నవతెలంగాణ-కాశిబుగ్గ

టిపిసిసి సోషల్ మీడియా విభాగం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా వరంగల్ నగరానికి చెందిన సోమ లక్ష్మి నియమితులయ్యారు. ఈమేరకు బుధ వారం సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పట్టెం నవీన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన మంత్రి కొండ సురేఖ, కొండ మురళి, సుస్మిత పటేల్, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ కు మార్, తదితరులకు లక్ష్మీ కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ భాషాను జనగామ జిల్లా అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి,16 వార్డు కౌన్సిలర్ గాదేపాక రామచంద్రం, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, నిమ్మతి మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, నాయకులు ఆలేటి సిద్ధిరాములు, జక్కుల వేణు, బచ్చన్నపేట మండల ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డి, మాసాపేట రవీందర్, చిర్రా హనుమంత రెడ్డి, గొలుసుల దుర్గేష్, గాజే అనిల్, 2వ వార్డు అధ్యక్షులు సంజీవ రెడ్డి, మూడవ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, 13వ వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, 16వ వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదెపాక ప్రసాద్, బంధారం క్రాంతి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో చెన్నూరు క్రీడాకారుల ప్రతిభ



నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయస్థాయి సీనియర్ వుడ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో చెన్నూరు క్రీడాకారులు ప్రతిభను కనబర్చారు. ఈ నెల 10 నుండి 11 వరకు మహారాష్ట్ర నాగపూర్‌లో జరిగిన 18వ జాతీయ స్థాయి సీనియర్ వుడ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన కందిక ఆదర్శ్ సింగల్ స్ట్రోక్ క్రీడల్లో గోల్డ్ మెడల్, బాలబోయిన సందీప్ సింగల్ స్ట్రోక్‌లో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరితోపాటు మరో నలుగురు క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. జాతీయ స్థాయిలో మరుమూల చెన్నూరు గ్రామాన్ని అగ్రభాగాన నిలిపిన క్రీడాకారులను బుధవారం చెన్నూరు గ్రామానికి చెందిన జనతా యూత్ అధ్యక్షుడు దొంతమల్ల గణేష్‌తో పాటు పలువురు క్రీడాకారులను అభినందించారు.



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ -జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 100 మంది వరకు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో జనగామ జెడ్పీటీసీ నిమ్మతి దీపిక రెడ్డి, మండల పాక్స్(పిఏసిఎస్‌చైర్మన్)నిమ్మతి మహేందర్ రెడ్డి, చీటకోడూర్ గ్రామ పాక్స్ చైర్మన్ చిర్రా శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ జనగామ కాగితపురం మహేందర్ రెడ్డితో పాటు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ కాంగ్రెస్ మండల ఇన్చార్జి లింగాల నర్సిరెడ్డి, యశ్వంతపూర్ ఎంపీటీసీ బాల్ రాజ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దయ్య గౌడ్,సేవాదళ్ జనగామ నియోజకవర్గం ఇన్చార్జి దాసరి శేఖర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ యాదవ్, రఘు గౌడ్, శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మండలాధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో...

మాజీ మండలాధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మండల యూత్ అద్ నరేష్ గౌడ్, మాజీ ఓబిసి స్టేట్ కో ఆర్డినేటర్ కర్రే రాజశేఖర్, మాజీ మండల ఉపాధ్యక్షులు వట్నాల రామకృష్ణ, మాజీ మైనార్టీ మండలాధ్యక్షులు యండి యాసిన్, బిర్రు నరసింహులు, కొమ్మురాజుల పర్శరాములు, పెండ్లి చందు, పసుల నవీన్ బీఆర్ఎస్ నుండి సొంత గూటికి చేరుకున్నారు.

కళ్యాణ లక్ష్మి నిధుల పంపిణీలో నాయకుల మధ్య కుదరని ఒప్పందాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ముహూర్తం కుదరడం లేదు. దీంతో మూడు నెలలుగా ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణీకి నోచుకోవడం లేదు. ఫలితంగా లబ్ధిదారు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే... బచ్చన్నపేట మండలంలో మొత్తం 172 మందికి రూ.1.72 కోట్లు కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరై ఉన్నాయి. వీటిని జనవరి నెలలో పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. అదేమిటంటే అధికారుల నుంచి పొంతనలేని సమాధానం వినిపిస్తోంది. ఖాళీ ఖజానా కారణమా..? లేక రాజకీయ నాయకుల మధ్య సమన్వయం కొరబడి పంపిణీకి నోచుకోవడం లేదా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే చెక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన లబ్ధిదారులకు చెక్కుల మంజూరు అయినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, అదే విధంగా వాటి స్టేటస్ కూడా మంజూరు అయినట్లు చూపుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో వాలీబాల్ యూత్ అధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన నారబోయిన కుమార్ కుటుంబ సభ్యులకు గ్రామ వాలీబాల్ యూత్ తరుపున బుధవారం ఆరు వేల రూపాయల అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పిట్టల నాగరాజు, యూత్ సభ్యులు తరాల మహేష్ గోనె రాజు, సాంబరాజు, స్వామి, మోహనకృష్ణ, మహేష్, శివమణి, నాగరాజు, నితిన్, చెంచు మహేష్ పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-నర్మెట్ట

అక్రమంగా అమ్ముతున్న ప్రభుత్వ నిషేధిత గుడుంబాను పట్టుకున్న సంఘటన నర్మెట్ట మండలంలోని సూర్య బండ తండలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సూర్యబండ తండా గ్రామానికి చెందిన కేలోతు రమేష్ గుడుంబా అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ వేణు తన సిబ్బంది సూర్య బండ తండా వాటర్ ట్యాంక్ వద్ద రమేష్‌ను తనిఖీ చేయగా 6 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పోలీసులు సదరు వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, రహమత్ అలి పాల్గొన్నారు.



పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా విడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వాంకర్ రాంచందర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దాని సాధనకు కృషి చేయాలని, సమయాన్ని వృధా చేయకుండా తమ విషయాల పట్ల కట్టుదిట్టమైన ప్రణాళికతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు రవీందర్, గాదె జోసెఫ్ బేబి, మచ్చ చిరంజీవులు, కట్ల యాదగిరి, కొండం రజని, జీడికంటి నర్సయ్య ఆవుల అమర్నాథ్, ప్రజ్ఞాపురం ప్రవీణ్ కుమార్, అడెపు శ్రీనివాస్, కందకట్ల నీరజా, అన్వర్ సుల్తాన, కౌడ లక్ష్మీనారాయణ, జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, ఆర్ట్ టీచర్ సురేందర్, అంజద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మాల మహానాడు నూతన క్యాలెండర్ 2024ను స్థానిక ఎస్సై బొల్లం వినయ్ కుమార్ బుధవారం జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్ (మణికంఠ)తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల భాస్కర్, రాష్ట్ర యూత్ కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్, జనగామ పట్టణ అధ్యక్షులు గునిగంటి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నీలం యువరాజ్, గడెం శివ, రాసమల్ల మల్లేష్, రాజు, రాసమల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

సామాజిక సేవలో లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాపాక విజయ్ నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మేట్ (ఎంజెఎఫ్) కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎస్ఎస్వినీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవతోపాటు స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవలు చేసేందుకే పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరుపేదలకు అందిస్తుంటే, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు స్వచ్ఛంద సేవ సంస్థ నిరుపేదలకు సామాజిక సేవ చేస్తున్నారని, లయన్స్ క్లబ్ అంటేనే సేవ అని, సామాజిక స్ఫూర్తితో క్లబ్ ద్వారా సేవలు అందించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ సేవలను ఆదర్శంగా తీసుకొని రాబోవు తరాలు లయన్స్ క్లబ్‌లో చేరి మరిన్ని సేవలు అందించాలని కోరారు. లయన్స్ క్లబ్ పాలకుర్తి భవనం నిర్మాణానికి తన వంతుగా సహకారం అందిస్తానన్నారు. హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక సేవలు చేస్తున్నామని, పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ములుగు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ట్రస్టు ఆధ్వర్యంలో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని లైన్స్ క్లబ్ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, లయన్ జగన్మోహన్ రెడ్డి, లయన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐపిడిజి జాయింట్ సెక్రెటరీ కన్న పరుశరాములు, జిల్లా గవర్నర్ కె.వెంకట్ రెడ్డి, అదనపు గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య, జిల్లా మాజీ గవర్నర్ జాన్ బన్నీ, ప్రోగ్రాం చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ప్రోగ్రాం కో చైర్మన్ డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, రీజియన్ సెక్రెటరీ బజ్జురి వేణుగోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, సెక్రెటరీ జోడు యాకన్న, కోశాధికారి గజ్జి సంతోష్ కుమార్, డాక్టర్ చిదురాల మహేందర్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగాం పట్టణం 30 వార్డులో సమగర మోచి భవనం(సంత్ రవిదాస్)కు స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని, సమగర మోచీ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణాభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమ లతా రెడ్డి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, మల్లిగారి రాజు, చంద్రకళ, గుర్రం నాగరాజు, నీల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపేందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

అనారోగ్య బారిన పడిన మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో ఫుట్స్ స్పైన్ ఫిక్సేషన్ సర్జరీ చేసుకున్న ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా ఎమ్మెల్యే పల్లా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏ అవసరమున్న పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉపేందర్‌కు ఎమ్మెల్యే పల్లా భరోసా కల్పించారు. ఉపేందర్ సర్జరీ నిమిత్తం రూ. 1.5 లక్షలు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని ఇదివరకే ఎమ్మెల్యే పల్లా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమ లతా రెడ్డి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, మల్లిగారి రాజు, చంద్రకళ, గుర్రం నాగరాజు, నీల యాదగిరి, వడ్లకొండ సర్పంచ్ బొల్లం శారద, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, సతీష్, యాకుబ్ పాషా, కన్నా పరశురాములు, శివశంకర్ పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొడకండ్ల

రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ వర్గాల ప్రజల ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి బాటలు వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ల చైర్మన్‌ల నియామకం చేపట్టడం శుభ పరిణామం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధారావ సురేష్ నాయక్ అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తావద్ద పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విరెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న పాల్గొన్నారు.

పెరిక కార్పోరేషన్ ఏర్పాటు గొప్ప నిర్ణయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జనగామ జిల్లా పెరిక అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మమ్ములను మరచి మోసం చేసిందని ఏనాడు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించడం సంతోషించే విషయమన్నారు.ఎన్నికలహామీలలో ఆరు గ్యారంటీలు చెప్పిన విధంగా అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో మా సంఘం నాయకులు కాంగ్రెస్ వెంటే ఉండి భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.

కామ్రేడ్ నర్సయ్య మృతి పార్టీకి తీరనిలోటు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం వాసి కామ్రేడ్ ఎన్నకూస (తీగారం) నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటని మండల కమిటీ తెలిపారు. బుధవారం కామ్రేడ్ నర్సయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, గ్రామ శాఖ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన మాల మహానాడు నాయకులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్ ఘనపూర్ సీఐ ముస్క రాజు, నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై బొల్లం వినయ్ కుమార్‌ను బుధవారం మాల మహానాడు నియోజక వర్గ కేంద్రం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపిటిసి బెల్లపు వెంకటస్వామి, సాకి సాంబమూర్తి, ఉబ్బని మల్లేశం, కుషమల్ల రవి, కొంగరి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలకుర్తి పట్టణాధ్యక్షులుగా సంతోష్

పాలకుర్తి : బీజేపీ పాలకుర్తి పట్టణాధ్యక్షులుగా పబ్బ సంతోష్‌ను నియమించినట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు దుంపల సంపత్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరి సహకారంతో పార్టీని పటిష్టం చేస్తామని తెలిపారు. నా నియామకానికి కృషిచేసిన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, మాజీ మండలాధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్, నిరంజన్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రాములకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐదో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ స్కూల్, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడెంలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామని జనగామ హన్మకొండ వరంగల్‌జిల్లాల డిటిడిఓ సౌజన్య, ఎల్.శ్రీరాములు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈనెల 15న హన్మకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీలో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఉదయం 8గంటలకు హాజరు కావాలని సూచించారు. ఎంపికకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు 9 నుండి 11 సంవత్సరాల లోపు ఉండాలని నూట ముప్పై ఐదు సెంటీమీటర్ల ఎత్తు 28 కిలోల బరువుతో పాటు ఐదో తరగతి చదువుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ధృవీకరించాలని తెలిపారు. వివరాల కోసం స్పోర్ట్స్ అధికారి డాక్టర్ అజ్మీర కిస్టు నాయక్ 89195550711 సంప్రదించాలని సూచించారు.



డిఈ విజయ్‌ని సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా విద్యుత్ శాఖ డిఈ విజయ్‌ను మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసీ గిరిజన గూడెం నేలవంచ గ్రామస్తులు బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా యువ ఫౌండేషన్ స్థాపకులు మూతి బద్రి మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గూడెం నేలవంచ గ్రామ అభివృద్ధిలో భాగంగా గతంలో నర్సంపేట విధులు నిర్వహించి ప్రస్తుతం మహబూబాబాద్ డీఈగా బదిలీ అయిన సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ గ్రామస్తులు లందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సహాయ స్థాపకులు మూతి పాపారావు, గ్రామస్తులు ఎలుగొండ సురేష్, శ్రీను, వెంకన్న, అనిల్, ప్రశాంత్, శ్రీనాథ్, మూతి రమేష్ పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి దేవాలయంలో చోరీ



నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రంలోని పాఖాల వాగు సమీపంలోని యాదవుల కుల దైవం అయిన గంగమ్మ తల్లి గుడిలో రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. మంగళవారం రాత్రి దుండగులు దేవాలయ గుడి తాళాలు పగలగొట్టి, దేవత ముక్కు పుడక, హుండీలోని డబ్బులు ఎత్తుకెల్లారని, యాదవులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో యాదవులు ఫిర్యాదు చేశారు.

ప్రేమ పేరుతో వేధిస్తే చర్యలు తప్పవు

- పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న కుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రేమపేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను, యువతులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన బంగాళా ప్రవీణ్‌ను అరెస్టు చేసి జనగామ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ గత కొంతకాలంగా మహిళల పట్ల దుర్గా ప్రవర్తించడంతో పాటు ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని పెళ్లి చేసుకోవాలని బలవంతం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ప్రవీణ్ తరహాలో మండలంలో ఏ ఒక్కరు ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రేమపేరుతో మోసాలకు పాల్పడితే కఠినమైన శిక్షలు అనుభవిస్తారని స్పష్టం చేశారు.

గీతా కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- కేజీకేఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటమల్లయ్య గౌడ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కల్లుగీతా కార్మిక కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6న మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన వంగ ఎల్లయ్య గౌడ్ (38) రోజువారిగా వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోగా హన్మకొండ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వెంకటమల్లయ్య బాధితుడు ఎల్లయ్య గౌడ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వెంకటమల్లయ్య మాట్లాడుతూ రోజురోజుకు గీతా కార్మికుల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు సేఫ్టీ మోకులు అందించి గీతకార్మికుల ప్రాణాలు కాపాడాలన్నారు. మెడికల్ బోర్డు విధానాన్ని తొలగించాలని, గతంలో మాదిరి సివిల్ సర్జన్ డాక్టర్ సర్టిఫికెట్ ఇవ్వాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా ఇచ్చే ఎక్స్‌గ్రేషియా రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల రఘురాములు, సట్ల రాజు, శ్రీనివాస్, వంగ సురేష్, కూనూరు ఎల్ల గౌడ్, పల్లె పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కిష్టాపురంలో మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-గార్ల

ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆద్వర్యంలో మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామంలో బుధవారం మెగా వైద్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విషజ్వరాలు, డయేరియా,ఇతర సమస్యలతో బాధపడుతున్న దాదాపు 80 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, 30 మంది రోగుల నుండి రక్త నమూనాలు సేకరించి జిల్లా ఆసుపత్రికి పంపించినట్లు వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ తెలిపారు.విషజ్వరాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, పారిశుధ్యం పట్ల అవగాహణ ప్రజలకు కల్పించారు. స్థానికులు, వికలాంగులు ఇచ్చిన వినతులను స్వీకరించి సంబంధిత స్థానిక వైద్య శాఖ ఉద్యోగులకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వేణు మాధవ్, డాక్టర్ నవీన్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు నవ్య, రజిత, నందిని, సిపిహెచ్‌వో సక్కు బాయి, హెచ్ఈఓ అధికారి శ్రీహరి, సూపర్వైజర్‌లు రాధ కృష్ణ, పద్మ, ఏఎన్‌యంలు, ఆశాలు, గ్రామపంచాయతీ అధికారి క్రాంతి కుమార్, ఎన్‌డి నాయకులు జి.సక్రు, ప్రజలు పాల్గొన్నారు.



గార్ల రైల్వే స్టేషను సమస్యలపై ఎంపీ కవితతో కలిసి జీఎంకు వినతి

నవతెలంగాణ-గార్ల

స్థానిక రైల్వే స్టేషన్ లో శాతవాహన, ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని, ఒకటి, రెండు ప్లాట్ ఫారములు అదనంగా పెంచాలని తదితర సమస్యలపై మానుకోట ఎంపీ మాలోత్ కవితతో కలిసి హైదరాబాదులోని రైల్వే కార్యాలయంలో మండల నాయకులు బుధవారం జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో అనేక సార్లు స్థానిక రైల్వే స్టేషనులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించామని ఈ ప్రాంత ప్రయాణికుల కోసం సమస్యలపై స్పందించి పరిష్కరించాలని కోరారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ నాయకులు, పానుగంటి రాధాకృష్ణ, కందునూరి ఈశ్వర్ లింగం, ఎంఏ జలీల్, మురళి గౌడ్, గంజి ఈశ్వర్ లింగం, రైల్వే సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మాలోత్ లాల్ సింగ్, కమిటి సభ్యులు బాదం రాజేష్, సోమ్లా నాయక్, కుంగ్ పు శ్రీను, దాశరథి రాము తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్పోర్ట్స్ డే వేడుకలు



నవతెలంగాణ- ఐనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ డే, కల్చరల్ కార్యక్రమాన్ని వ్యాయామఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే.రూపారాణి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా తాజా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజిత పాల్గొన్నారు. రామ్మూర్తి మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా విద్యార్థుల్లో చదువుతోపాటు క్రీడ రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విజయం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ కృషిని అభినందించారు. పాఠశాల హెచ్ఎం రూపారాణి మాట్లాడుతూ పిల్లల్లో చదువుతోపాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల మనోవికాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, డాన్స్ మాస్టర్ సందీప్ నేతృత్వంలో విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఎంతో అలరించాయని రియాల్టీ షోలకు ఏమాత్రం తీసిపోలేదన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పాయిలి రవివర్మ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దార్ల రామ్మూర్తి, రూపారాణి, ఎంపీటీసీ రజిత, యాదగిరి, ప్రవీణ్ కుమార్, సమ్మారెడ్డి, యాకయ్య, యాకయ్య, కిషన్, దేవేందర్, సురేందర్, శిరీష, అటెండర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజం కోసం కృషి చేయాలి

- వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ-నెల్లికుదురు

కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కుష్టి వ్యాధి పైన ఇంటింటి సర్వేను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధిపైన జరుగుతున్న ఇంటింటి సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 వరకు సర్వే చేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమార్, హెచ్ఇఓ వెంకటేశ్వర్లు,ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒప్పంద వైద్యుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన గౌరవ వేతనం పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు ప్రొఫెసర్ పోస్టులకుగాను ఒక్కొక్కరికి 1,90,000, 22 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు ఒక్కొక్కరికి 1,50,000, 12 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఒక్కొక్కరికి 1,25,000, 29 ట్యూటర్ పోస్టులకు ఒక్కొక్కరికి 55 ,000, 27 సీనియర్ రెసిడెంట్లకు ఒక్కొక్కరికి 92,575 వేతనం ఉంటుందని తెలిపారు. పై పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు కులం, నివాసం, ధవీకరణ పత్రములు, ఇతర ధ్రువీకరణ పత్రములు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో 16 ఉదయం 10.30 నుండి సాయంత్రం 5, గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల మహబూబాబాద్‌లో కావాలని పేర్కొన్నారు. వయోపరిమితి 31-3-2024 నాటికి (69) సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, http://gmcmahabubad.orgలో పూర్తి వివరాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.



మురికి కాలువలతో ఇబ్బందులు

- లెవెలింగ్ సక్రమంగా లేక నిలుస్తున్న మురికి నీరు
- దోమలు దుర్గంధంతో ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మార్కెట్ సమీపంలో మురికి కాలువలో నీరు నిలిచిపోవడంతో కొద్దిరోజులుగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గిర్ని తండా నుండి మార్కెట్ రోడ్డు మీదుగా పెద్దాయి చెరువు వరకు ఈ కాల్వ ఉంటుంది. వరదకాల్వగా రికార్డుల్లో ఉండగా ప్రస్తుతం వరద లేకపోవడంతో మురికి కాలువగా వాడుతున్నారు. ఈ కాలువ నిర్మాణం సమయంలో కాల్వ లెవెల్ సక్రమంగా చేయక పోవడంతో నీరు వెళ్లకుండా ఇండ్ల మధ్యలోనే నిలిచిపోతుంది. దీంతో పలువురు కాల్వను మరోవైపు తప్పనిసరి పరిస్థితుల్లో పెద్దమిల్లు వెనుకవైపునున్న ఖాళీ స్థలంలోకి మళ్లించారు. ప్రస్తుతం పెద్ద మిల్లు వెనుక వైపున ఖాళీ స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించడంతో మురికి నీరు రాకుండా కాల్వకు ఏర్పాటు చేసిన గండిని పూడ్చి వేశారు. దీంతో మురికి నీరంతా మార్కెట్ మెయిన్ రోడ్డులో ఉన్న కల్వర్టు వద్దనే నిలిచిపోతుంది. దీనికి తోడు కొన్ని సంవత్సరాల క్రితం కల్వర్టుకు అడ్డంగా మిషన్ భగీరథ పథకానికి చెందిన భారీ సైజు నీటి పైపులు వేశారు. దీంతో కల్వర్టులో ఉన్న చెత్తాచెదారం తొలగించినప్పటికీ మిషన్ భగీరథ పైపు అడ్డుగా ఉన్న కారణంగా మురికి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఇటు కల్వర్టు నుంచి వెళ్ళకుండా... అటు పెద్ద మిల్లు వైపు నుంచి మురికి నీరు వెళ్లకుండా కాల్వలోనే నిలిచిపోయి దుర్గంధంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్థానిక గ్రామపంచాయతీ అధికారులు వచ్చి చూసి వెళ్లారుతప్ప ఎలాంటి చర్యలుతీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మురళి నాయక్ చొరవతీసుకొని ఈ కాల్వలోని నీటిని ప్రవహించే విధంగా పునర్నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

- టిఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు

నవతెలంగాణ-బయ్యారం

నాలుగు కరువు భత్యాలను గత రెండు సంవత్సరాల నుంచి మంజూరు చేయకపోవడం బాధాకరమని టిఎస్ టిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యం. భద్రు నాయక్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమయానికి జీతాలు, డిఏలు, పిఆర్సి, ఐఆర్‌లు ఉద్యోగ,ఉపాధ్యాయులకు అందేవని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో వాటి కోసం ప్రభుత్వం దగ్గర బిచ్చం ఎత్తుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో డిఏలు మంజూరు చేస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోటి ఆశలతో ఎదురుచూశారు కాని వారికి నిరాశ మిగిల్చారన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ రాకముందే న్యాయ బద్ధంగా రావలసిన డిఏలను మంజూరు చేసి మాట నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థలు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ఇవ్వాలని జిల్లా యూనియన్ అధ్యక్షులు ప్రదీప్, నరేష్ బుధవారం జిల్లా కేంద్రంలో పౌరసరఫరాల మేనేజర్ కృష్ణవేణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర పౌర సహకార సంస్థలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్నమన్నారు. మాకు ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగా,ట్రెజరర్ అనిల్ రెడ్డి, వెంకటేష్, యూనియన్ సభ్యులు బాల కృష్ణ, రత్నాకర్, ఎండి ఖాజా, శశిధర్, రవి, రంజిత్, ప్రసాద్, సంతోష్, మహేందర్, స్వప్న, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థినీలకు షీటీం అవగాహన సదస్సు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం షీటీం ఎస్ఐ సునంద అవగాహన కల్పించారు. మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ కేకన్ ఆదేశాల మేరకుఅడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం ఎస్సై సునంద మాట్లాడుతూ మహిళలు, బాలికలకు మహిళా రక్షణ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా ఆపదలో ఉన్నట్లయితే ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్‌నంబర్స్ 8712656935, 7901142009లకు సమాచారం అందజేస్తే తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, షీటీం ఏఎస్ఐ ఆనందం, కానిస్టేబుల్ శివకుమార్ అమ్మనాయక్, షీటీం బృందం పార్వతి, శారద, భరోసా బాధ్యులు రేణుక, జయశ్రీలు పాల్గొన్నారు

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ఆవుల వీరన్న కుటుంబానికి తమ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్ యూనియన్ మిత్రులు అండగా నిలిచారు. మండలం కేంద్రానికి చెందిన ఆవుల వీరన్న పది రోజుల క్రితం మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ కార్ యూనియన్ తమ తోటి డైవర్ల కుటుంబాన్ని పరామర్శించి రూ. 5000 ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్య అనితకు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి సూర్య ఉపాధ్యక్షులు శోభన్, కోశాధికారి మహమ్మద్ రహీం, గడ్డం శ్రీకాంత్, ప్రవీణ్, రంజిత్, హరికృష్ణ, నాగరాజ్, శోభన్, ప్రశాంత్, అశోక్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణ చేస్తే పీడీ యాక్ట్ : డీఎస్పీ

నవతెలంగాణ-నెల్లికుదురు



ఆకేరి వాగు పరిసర ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ఐపిసి 379 కింద పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ల నిర్వాహకులను హెచ్చ రించినట్లు తొర్రూర్ డిఎస్పి సురేష్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో తొర్రూరు సిఐ సంజీవ్ కలిసి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా 14ట్రాక్టర్లతో ఇసుకను తలిస్తుంటే పోలీస్ సిబ్బంది పట్టుకొని సంబంధిత అధికారులకు అప్పచెప్పినట్లు తెలిపారు. అనంతరం పోలింగ్ బూతులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సిఐ సంజీవ్, నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం శివారు ఆకేరు వాగు ఒడ్డున నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగాభవాని అమ్మవారిని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కనుల పండువగా ప్రతిష్టించారు. బుధవారం నరేష్ రెడ్డి ఆహ్వానం మేరకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, సీనియర్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఆకేరు వాగు ఒడ్డున కొలువైన గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రులకు స్థానిక నాయకులు, అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలకు చేశారు. పూజానంతరం వేదపండితులు మంత్రులను ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కాంగ్రెస్ నేతలకు నూకల నరేష్ రెడ్డి ఆతిథ్యం..!

పురుషోత్తమయగూడెం దేవాలయ దర్శనానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులకు నేతలకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, అభినవరెడ్డి అతిథులకు ఆతిథ్యం ఇచ్చారు. ఈసందర్భంగా మామిడి తోటలో ఇచ్చిన విందు భోజనాన్ని మంత్రులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మాలోతు నెహ్రూనాయక్, మహబూబాబాద్, ఇల్లందు, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి, నూకల అభినవ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధబాయి, విజయబాయి, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,పెండ్లి రఘువీరారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అంబరీష, రాంలాల్, కాలం రవీందర్ రెడ్డి, మెంచ్ అశోక్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చేతన సేవలు అమోఘం : ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. బుధవారం చేతన ఫౌండేషన్ సభ్యులు తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన మండలంలోని గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది బీద కుటుంబాల వారికి తోపుడు బండ్లు, ఐదు కుట్టు మిషన్‌లు, బీద ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు ల్యాప్ టాప్‌లను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చాలా మంది డబ్బు సంపాదిస్తుంటారు, తాము సంపాదించిన డబ్బును పది మంది బీద వారికి సహాయం చేసే గుణం కొందరికే ఉంటుంది, ఆ కొందరిలో చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్, వారి సోదరులు వెంకటేశ్వరరావు, అనిల్ కుమార్‌లకు ఉందని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా చేతన ఫౌండేషన్ వారు చేసే సేవలు ఇక నుండి ఇల్లందు నియోజకవర్గంలో విస్తృతంగా చేయాలని కోరారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్-రేణుక దంపతులను అభినందించారు. మరో ముఖ్య అతిథి ప్రజాకవి జయరాజ్ తన దైన శైలిలో ప్రకృతి గురించి, మానవ జీవనశైలి గురించి సభికులను ఆకట్టుకునే విధంగా మాట్లాడారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చేతన ఫౌండేషన్ సేవలను కొనియాడారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును, ప్రజా కవి జయరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సేవా కార్యక్రమంలో చేతన అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, తాతా గణేష్, వడ్లమూడి సురేష్, నవీన్, రషీద్, తాతా సురేష్, ఇల్లందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్‌కు 5 వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్‌కు 5వేల కోట్లు కేటాయించి ఆదుకోవాలని మున్నూరు కాపు తొర్రూరు డివిజన్ అధ్యక్షులు జలగం శ్రీనివాసు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర క్యాబినెట్ భేటీలో మున్నూరు కాపు కార్పొరేషన్ డిక్లర్ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కకు ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షులు జలగం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వేల కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మున్నూరు కాపులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించినప్పుడే ఈ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నిజమైన గుర్తింపు ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో సంఘం నాయకులు దేవేందర్, శేఖర్, సలుగు నరసయ్య, జలగం శివ, సుకన్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మేరు కార్పొరేషన్‌తో సమగ్రాభివృద్ధి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేరు కార్పొరేషన్‌తో మేరు కులస్తుల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని మేరు సంఘం కేసముద్రం మండలాధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అడప రాజు అన్నారు. మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షంవ్యక్తం చేస్తూ కేసముద్రం జ్యోతిరావు పూలే సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పూలే సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏవీ మేరు కులస్తులను ఆర్థికంగా ఆదుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మేర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కీర్తి సురేందర్, వెన్ను బిక్షపతి, రాయబారపు సురేందర్, కీర్తి కొమురయ్య, శీలం లింగమూర్తి, గట్ల బిక్షపతి, రామగిరి శ్రీనివాస్, కొత్తకొండ యాదగిరి, కీర్తి సమ్మయ్య రామగిరి వెంకన్న, సంగ రమేష్, కీర్తి సుధాకర్, సంగ రవి, సోమ విజయ్, కీర్తి కుమారస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతీ తండాకు రోడ్డు

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్‌తోనే ప్రతీ తండాకు సీసీ రోడ్లు అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ స్టేజితండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు భావ్సింగ్ నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని స్టేజితండా గ్రామ పంచాయితీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులను నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భావ్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మారుమూల తండాలు, గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి తండాలు, గ్రామాలను సర్వాంగ సుందరంగా మలచడంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎంఎల్ఏ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ ప్రత్యేక చొరువ చూపుతున్నారని తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ఎంఎల్ఏ రాంచంద్రునాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, సుమన్, సురేష్, రమేష్, నగేష్, హుషి, భీమా తదితరులు పాల్గొన్నారు.



రామారావు సంతాప సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

రామారావు సంతాప సభ గోడ పత్రికలను బుధవారం మండల కేంద్రంలోని టైల్స్ ఫ్యాక్టరీలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఏ. కృష్ణ మాట్లాడుతూ వరంగల్‌లోని పదివేల మంది కార్మికులు పని చేస్తున్న ఆజాంజాహి మిల్లు గుర్తింపు ఎన్నికల్లో అమరుడు బుర్ర రాములు అధ్యక్షులుగా కే.రామారావు ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో గెలుపొందారని కార్మిక పక్షపాతి కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలు జీవితం నిర్బంధాలను ఎదుర్కొన్నాడని, అసంఘటిత రంగం కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి వారి హక్కులను సాధించారని తెలిపారు. ఈ నెల 17న వరంగల్‌లో కూరపాటి రామారావు సంతాప సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే. సీతారామయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాంసింగ్, రాష్ట్ర కార్యదర్శి ఏపూరి వీరభద్రం, టైల్స్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు మూతి రాంబాబు, సనప రాంబాబు, దుర్గాప్రసాద్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

దుష్ప్రచారం మానుకోవాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు సాగునీటిపై దు ప్రచారం చేస్తున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆరోపించారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్ర య్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లతో కలిసి సంతోష్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి అనడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. అధికారంలో ఉన్నామనేమత్తులో ఎర్రబెల్లి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఓడిపోయిన ఎర్రబెల్లి పనులు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగు నీరు అందించేందుకు ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి మాట్లాడి సాగు నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని,అసత్య ప్రచారాలు, అవాస్తవ ఆరోపణలతో ప్రజాభిమానం పొందలేరని తెలిపారు. రైతాంగాన్ని మోసగించారు కాబట్టే బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు.

నియోజకవర్గ రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, ధారావత్ సోమన్న, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, జాటోత్ రవి నాయక్, ధర్మారపు మహేందర్, అరవింద్, సురేందర్, గుంజి నరసింహులు, వెలుగు మహేశ్వరి, జాటోత్ రామ్‌లాల్, నరేష్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి



చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. అప్పటి చెన్నూరు, నేటి పాలకుర్తి నియోజకవర్గంలోని అప్పటి కొడకండ్ల మండలం నేటి పెద్దవగర మండలంలోని వడ్డే కొత్తపల్లి గ్రామంలో ఉమ్మడి రాష్ట్రంలోని దేవాదాయ శాఖ మంత్రి నెమరుగొమ్ముల యతి రాజారావు మాజీ ఎమ్మెల్యే విమల దేవి దంపతులకు జన్మించాడు. ఉన్నత చదువులు చదివిన సుధాకర్ రావు వైద్య వృత్తిలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్‌గా పనిచేశాడు. 1999లో చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన సుధాకర్‌రావు 1999లోనే చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 నుండి 2004 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన సుధాకర్ రావు 2005లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు చేతిలో ఓటమి పాలయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో పాలకుర్తి నియోజకవర్గం టిడిపి, టీఆర్ఎస్ పొత్తులో భాగంగా టిడిపికి కేటాయించడంతో టిడిపి అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. మనస్థాపానికి గురైన డాక్టర్ సుధాకర్ రావు టిడిపిని విభేదించి ఆ పార్టీకి రాజీనామా చేసి 2010లో టిఆర్ఎస్‌లో చేరారు. 2014లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సుధాకర్ రావు స్వల్ప మెజారిటీతో ఓటమి చెందారు. టిఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్తగా పనిచేసిన సుధాకర్ రావుకు 2023 అక్టోబర్‌లో రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2023 నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ట్రస్టు చైర్మన్‌గా రాజీనామా చేశారు. సుధాకర్ రావు మరణ వార్త విన్న నియోజకవర్గం ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. సుధాకర్ రావు మరణాన్ని జీర్ణించుకోలేక పోవుచున్నామని తెలిపారు.

విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి : మాజీ మంత్రి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు ప్రాథమిక దశ నుండే మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని ఐఎల్ఎస్ఐ రాధిక రాకేష్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఎర్రబెల్లి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం మాజీ మత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా మేధస్సును పెంపొందించుకోవాలంటే క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మనీదర్, ఐవి ఎనమాల, కృష్ణ, అనవిత్, హిమన్షు, సాయిరాం, వైష్ణవి, ఆధ్యా, సహస్ర, శ్రేయంక్, శౌర్యన్, మని దీక్షిత్, జాయ్, సంగీత, మున్ను, రితేష్, వంశీ, వర్షిత్, ఉబేన్, మోసిన్, అంజన్ క్రిష్ శ్రీయుక్త సహస్ర, దేవిశ, చిన్న ,అభిరామ్, కవిత, ఉమర్, సుహాస్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని శివారు కాలనీలకు త్వరలో సీసీ రోడ్లు

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని అన్ని శివారు కాలనీలకు త్వరగా సీసీ రోడ్లు వేయించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని 16వ వార్డులో10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. 16వ వార్డులో మున్సిపాలిటీ జనరల్ ఫండు నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, ఫైనాన్స్ నుండి 5 లక్షల రూపాయలతో సీసీ డ్రైనేజీ పనులకు కేటాయించినట్లు చెప్పారు. సీపీఎం పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్జపు సోమయ్య మాట్లాడుతూ 16 వార్డు అభివృద్ధికి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మున్సిపాలిటీ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి రోడ్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీ చైర్మెన్ డాక్టర్ రామ్మోహనన్ రెడ్డి మాట్లాడుతూ16వ వార్డు అభిరుద్ధి కొరకు నిధులు కేటాయిస్తానని కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ రావుల లలిత, సీపీఎం టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, సీపీఎం నాయకులు బూర్గుల లక్ష్మణ్, వార్డు సభ్యులు పోతురాజు భూక్య శ్రీను, అంబల శివ శంకర్‌లింగం, చుక్కల ఉదయ్ చందర్, ఎడ్ల రమేష్, సీపీఎం కార్యదర్శిలు బడుగుల లక్ష్మయ్య, ఆకుల సతీష్, వంకుడొతు రమాదేవి, బానోతు సురేష్, పాటి సారయ్య, బానోతు సిజ్జిరాం నాయక్, బానోతు ప్రకాష్, బానోతు సుమన్, వెంకన్న, ముకరంజన్ పాల్గొన్నారు.

నిస్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం 'చిలువేరు'

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యకు ప్రభుత్వ ప్రైవేటు అనే తారతమ్యాలు లేకుండా మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. బుధవారం కేసముద్రం విలేజ్‌లోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని ఆలక్ష్యం దిశగాగొప్పగా ఆలోచించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఫౌండేషన్ సలహాదారులు సామల నర్సయ్య గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెర శాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీను, ఓబీసీ సెల్ మండలాధ్యక్షులు చిట్ల సంపత్ సమ్మిగౌడ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, మోడెం రాజు, రఘోత్తం రెడ్డి, మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి, తుంపిల్ల వెంకన్న, కొలిపాక వెంకన్న, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న,ఎస్టీసెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్ పాల్గొన్నారు.

వైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వైశ్యుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్యులను గుర్తించినందుకు కేసముద్రంమండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం నేతలు కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వొలం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కూరెల్లి సతీష్, చిదురాల వసంతరావు, బచ్చు పరమేశ్వర్, ఓలం రాజేశ్వరరావు, తేరాల శ్రీనివాస్, బిజ్జాల వెంకటేశ్వర్లు, లెంకలపల్లి నాగేశ్వరరావు, రాజ్ కుమార్, మడూరి రమేష్, దినేష్, తేరాల సమ్మయ్య, మంచన శంకర్రావు, సతీష్, ఓలం(రోహిణి) శీను, సతీష్, సందీప్, బోనగిరి శ్రీధర్, వెలిశాల కమల్, గిరిధర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

- ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, లక్ష్యసాధనకు ముందుకు సాగాలని అవుతాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులుగా నిత్య, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులుగా రాంచరణ్, ఉపాధ్యాయులుగా రక్షిత, పూజిత, అనుపల్లవి, ప్రణయ్, దినేష్, హేమంత్ వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదువుకొని గొప్ప ప్రయోజకులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, రజిత, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, విద్యా వాలంటీర్ ఝాన్సీ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పని తీరును మెరుగుపర్చాలి

- జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్

నవతెలంగాణ-మరిపెడ

పోలీస్ స్టేషన్‌తో పాటు పట్టణ కేంద్రాల్లో ఉన్న సీసీ కెమెరాల పనితీరును మెరుగుపరచాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకన్ అన్నారు. బుధవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్స్‌ను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సందర్శించి సీసీ కెమెరాల పని తిరును పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్‌లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరున ు పరిశీలించారు. పోలీస్ స్టేషన్. నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్‌ను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ బి.హత్తి రామ్, ఎస్‌హెచ్ఓ తేహరా బాబా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండల కేంద్రంలోని ఐబీ గెస్ట్ హౌస్ లోబుధవారం శాలివాహన కుమ్మరి సంఘం నాయకులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల 583వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా జెడ్పీటీసీ గుడాల అరుణ వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్లా తిరుపతిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం అశోక్, పాక్స్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు వామన్ రావు, కులసంఘం నాయకులు సముద్రాల తిరుపతి, పోతుగంటి సమ్మయ్య, కుమ్మర సంఘం యువజన నాయకులు పెద్దపెల్లి సందీప్ రాజ్, సముద్రాల రాజశేఖర్, పోతుగంటి నాగరాజు, గనపురం రాజయ్య రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట



గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవస రమని పస్రా ఎస్సై కమలాకర్ రావు అన్నారు. బుధవారం మండ లంలోని లక్ష్మీపురం గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యా ర్థులకు గంజాయి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దు అని.. వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆదినారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సింగరేణి ఓఎస్‌డీగా హబీబ్ హుస్సేన్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాల్‌పల్లి ఏరియా సింగరేణి ఓఎస్‌డిగా హబీబ్ హుస్సేన్ జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జీఎం శ్రీనివాసరావు హబీబ్ హుస్సేన్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఓఎస్‌డీ హుస్సేన్ మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులమంతా సమిష్టిగా కషి చేద్దామని అన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

నేటి నుంచి ఈ నెల 16వరకు జరిగే లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా కేసు (కొట్టుకున్న కేసు, భూమి విషయం కేసు, దొంగతనం కేసు, ఎవరిని అయిన తిట్టిన కేసు, ఏక్సిడెంట్ కేసు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, పెట్టీ కేసు, మాస్కు కేసు) ఉన్నట్లు అయితే ఆధార్ కార్డ్ తీసుకొని భూపాలపల్లి జెఎఫ్‌ఎంఎస్ కోర్టుకి వెళ్లి నర్సింహరెడ్డి-9849697922 కి కాల్ చేసి ఫైన్ కట్టుకొని కేసు క్లోజ్ చేసుకోవచ్చున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కేసులు కొట్టి వేసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

16 కార్పొరేషన్ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు 16 కొత్త కార్పొరేషన్‌ల ఏర్పాటుపై తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మక నిర్ణయం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ అన్నారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలైన ముదిరాజ్ కార్పొరేషన్, యాదవ (కుర్మా), మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక (పురగరి క్షత్రియ), లింగాయత్, మేర, గంగాపుత్ర కార్పొరేషన్లే కాకుండా ఆర్యవైశ్య, రెడ్డి, మాదిగ మాదిగ ఉపకులాలకు, మాల మాలల ఉపకులాలకు, కొమురం భీం ఆదివాసి,, సంత్ సేవాలాల్ లంబాడి, ఏకలవ్య (ఎరుకల) సామాజిక వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ తీర్మానం చేయడం శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

మాదిగలతో ఏర్పరిచిన కార్పొరేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి

ఉప కులాల జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ఎస్సీ 57ఉపకులాలను మాదిగలతో ఏర్పరిచిన కార్పోరేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉప కులాల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయల లక్ష్మీ నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారామ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ 57 ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ఎలక్షన్‌కు ముందు ఎస్సీలకు మూడు కార్పొరేషన్స్, ఒకటి మాదిగలకు ,రెండు మాల మూడు, ఎస్సీ57 ఉపకులాలకు, ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో 22లక్షల మంది జనాభా గలిగిన తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయక ఎస్సీ మాదిగలతో జత చేయడం హేయమైన చర్యన్నారు.ఇప్పటికైనా ఎస్సీ 57ఉప కులాలను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పట్టించుకోని ఉప కులాలను ఎస్సీ కార్పొరేషన్ చేయని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇండ్లు, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తూ, ధర్నాలు,ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎస్సీ ఉపకులాల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దక్కలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఔషదం రవీందర్ గోసంగి, ఉపాధ్యక్షుడు సోరుపాక సంతోష్ గోసంగి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



ఈ నెల 16 నుండి 19 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే తెలంగాణ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పెండ్లి అక్షిత్ రెడ్డి ఎంపికైనట్లు అధ్యక్ష కార్యదర్శులు చందుపట్ల కీర్తి రెడ్డి, పండుగ శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు. బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుండి అక్షిత్‌రెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.



సీఐ మల్లేష్‌యాదవ్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల సీఐగా బాధ్యతలను స్వీకరించిన డి మల్లేష్‌యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండెకారి శ్రీనివాస్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను నరసింహారావు ప్రమోద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, కట్ల మహేష్, నాగరాజు, రఘుపతి, నరేష్ రాజు, విక్రమ్, సంపత్ పల్లెర్ల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులాలు, మతాలకు సమన్యాయం

రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీతక్కకు సత్కారం



నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని కులాలకు మతాలకు జనాభా ప్రాతిపదికగా సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ పటేల్, ములుగు జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన మంత్రి సీతక్కకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు సమాంతరంగా న్యాయం చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పదవి చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయకు అనే విధంగా అనేక సంక్షేమ అభివద్ధి పథకాలను ప్రవేశపెట్టి ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగానే మున్నూరు కాపులకు కూడా ఒక కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి కొన్ని నిధులు కేటాయించి ఆ సంఘంలోని పేదలందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంఘం నేతలు పెరికారి శ్రీధర్ రావు పటేల్, కనుకుంట్ల కుమారస్వామి పటేల్, ఉత్తరయ్య పటేల్, ములుగు జిల్లా సంఘం నాయకులు చింతనిపుల బిక్షపతి పటేల్, సుంకరి రవీందర్ పటేల్, గందె శీను పటేల్, రావుల రాజేష్ రావు పటేల్, నల్లెల్ల రవీందర్ పటేల్,నల్లేల్ల ఆనందం పటేల్, శివ పటేల్ సుంకరి సొక్కరావు పటేల్, గందె రాజు, చక్రపు రాజు పటేల్, చక్రవ శ్రీనివాస్ పటేల్, పొడల ఓం ప్రకాష్ పటేల్ పాల్గొన్నారు.

అభివద్ధి పనులను ప్రారంభించిన సీతక్క

ములుగు నియోజకవర్గంలోని పెద్దాపూర్, గుర్రంపేట, బౌసింగ్‌పల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల్లో 2 కోట్ల 34లక్షలతో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

'నల్లెల్ల' మరణం తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నేత నల్లెల్ల కుమార్ స్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తనకు తీరనిలోటని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన నల్లెల్ల కుమారస్వామి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



చెరువు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని బాగీర్తిపేట గ్రామంలోని పెద్ద చెరువు మరమ్మత్తు పనులకు 43 లక్షల 50 వేల నిధులు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. అనంతరం రేగొండ మండల కేంద్రం నుండి గోరుకొత్తపల్లి అబ్బాపూర్ మీదుగా ములుగు వరకు ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. ఆయా సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో విపత్తు సంభవించి నియోజకవర్గంలో 124 చెరువులు పూర్తిగా తెగిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, గత పాలకులు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం వర్షాకాల పంటల వరకైనా రైతులకు సరిపోను పంటలకు నీరు అందించేందుకు తెగిపోయిన చెరువులకు మరమ్మత్తులు చేయించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చెరువు మరమ్మత్తు పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని లక్ష్మీ నరసింహస్వామి, బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానాల అభివద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భాగిర్తి పేట ఎక్స్ రోడ్ నుండి నుండి కొడవటంచ ఆలయం వరకు భక్తుల సౌకర్యార్థం డబుల్ రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య కాంగ్రెస్ నాయకులు గుటోజు కిష్టయ్య మేకల బిక్షపతి సబీర్, వెంకటస్వామి, రామారావు, ఉమేష్ గౌడ్, గుగులోతు వీరు నాయక్, మైస బిక్షపతి, ఓదెల మల్లయ్య, తిరుపతి, మల్లయ్య పాల్గొన్నారు.

గణపురం : మండలం చెల్పూర్‌లో పలు అభివద్ధి కార్యక్రమాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. రూ.10లక్షలతో మహిళ సమైక్య భవనం రూ.10. లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, శివాలయం టెంపుల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.9లక్షల 90 వేల నిధులతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కావటి రజిత-రవీందర్, సూరినేని సంపత్‌రావు, చెల్పూర్ గ్రామ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, మలహలరావు, భైరగాని తిరుపతి, దారకొండ నాగరాజు, శివాలయం చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ జెట్టి కనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు దారకొండ శంకర్, ఉపాధ్యక్షులు కంచర్ల కుమార్, యూత్ అధ్యక్షులు తీగల శ్రీకాంత్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ దొడ్డే రఘు, సీనియర్ నాయకులు ఏనుగుల దేవేందర్, దారకొండ నాగరాజు, భద్రయ్య, కుమ్మరి జంపయ్య, పెరుక మనోహర్, వేముల వంశీ, గుండారపు సాయి, సాగర్ల కళ్యాణ్‌పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని ఇస్సిపేట, అంకుషాపురం, మొగుళ్లపల్లి గ్రామాల్లో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. డిఎంఎఫ్టి నిధుల ద్వారా ఇస్సిపేట గ్రామంలో 20 లక్షలతో లక్కమారి రెడ్డి సంఘం భవన నిర్మాణం కు, 9.90 లక్షలతో శ్రీ రామాంజనేయ భజన మండలి భవన నిర్మాణానికి, 45లక్షలతో అంకుషాపురం గ్రామ చెరువు మరమ్మత్తుల నిర్మాణ పనులకు,మండల కేంద్రంలోని 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య, ఆర్‌ఐ సురేందర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి వీరస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు రాజు, రాము, రఫీ, రమేష్, పున్నం చందర్ రావ్, రవి, మహేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

ఇలా త్రిపాఠి ములుగు జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రధానంగా వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాగునీటి సరఫరాపై నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వారీగా తాగునీరు సమస్యలపై ఆరా తీశారు. ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రత్యేకాధికారులను ఆదేశించారు. చేతిపంపులు వినియోగంలోకి వచ్చేలా చూడాలన్నారు. ఎక్కడైనా పెద్ద సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం హాజరైన వారందరికీ సేవ్ వాటర్ కాన్సెప్ట్‌తో క్యాప్స్ (టోపీలు)అందజేశారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కే మల్లేష్, ఈఈఎంబీ ఇంట్రా సిహెచ్ సుభాష్, ఎంపీడీవో జి జవహర్‌రెడ్డి, తహసీల్దార్ సజన్ కుమార్, డీఎల్పి ఓ స్వరూపారాణి, ఎంపీ ఓసాజిదా బేగం, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రకాంత్, సీహెచ్ మధు, అన్ని ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని మూఢవిశ్వాసలను నిర్మూలించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి అన్నారు. బుధవారం మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఆమ్రపాలి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ హాజరై విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు గణిత నమూనాలు, బెస్ట్ ఫ్రమ్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఆర్టికల్ ను తయారు చేసి పలువురిని అబ్బురపరిచారు. అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రయోగాలను అధ్యాపక బృందం ప్రశంసించారు. అనంతరం సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతుల వారీగా వారి వారి స్థాయికి మించిన సైన్స్ ప్రయోగాలు నిర్మించి అందరిని ఆచ్చర్యానికి గురి చేశారన్నారు. మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రతీది పరిశీలించి అనుభవం ద్వారా నిజాలను తెలుసుకో వాలన్నారు. విద్యార్థులు సజనాత్మకత, తార్కిక ఆలోచనలను కలిగి ఉండాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, సైన్స్ హెడ్ కృష్ణను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఫలితాలు సాధించాలన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, సైన్స్ హెడ్ కృష్ణను ప్రిన్సిపాల్ అభినందించారు.



ఏజెన్సీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పే రివిజన్ కమీషన్ చైర్మన్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజెన్సీ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిదిలించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌ఏటీఎఫ్) ఆధ్వర్యంలో పే రివిజన్ కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్‌ను కోరారు. బుధవారం శివశంకర్‌ను కలిసి టీఎస్ ఏటీఎఫ్ అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీర్ల కష్ణ బాబు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు న్యాయమైన, ఆమోదయోగ్యమైన అద్దె, ఇతర అలవెన్స్‌లను పెంచాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున హెచ్‌ఆర్‌ఏను 11 శాతం నుండి 15 శాతానికి పెంచాలని కోరారు. హెచ్‌ఆర్‌ఏ, ఏహెచ్‌ఆర్‌ఏ, ఎస్.సీ, ఏ. అలవెన్సులు ఏజెన్సీలో తక్కువగా ఉండడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు మైదానం, పట్టణ ప్రాంతాల్లో పని చేయుట బదిలీల్లో వెళుతున్నారని ఆరోపించారు. దాంతో ఏజన్సీ ఏజన్సీ విద్యారంగం, ఏజన్సీ ప్రాంతం అభివద్ధికి టీచర్లు, ఉద్యోగుల కొరత ఏర్పడుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు హెచ్.ఆర్.ఏ.తో పాటు ఏజన్సీ అలవెన్సులు పెంచడం ద్వారా ఏజన్సీ ప్రాంతాల్లో వారు పని చేయుటకు ఆసక్తి చూపిస్తారని చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోరం సంతోష్ కుమార్, నాయకులు బొగ్గుల లక్ష్మయ్య పూనెం రమేష్, కారం రాంబాబు, దిలీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పౌష్టికహారంపై అవగాహన

నవతెలంగాణ-వాజేడు

పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం వాజేడు మండలంలోని జంగాలపల్లిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ, మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత హాజరై మాట్లాడుతూ పోషణ పక్షంలో ప్రతీ గ్రామ పరిధిలో ఉన్న తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు, మహిళలు సరైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేయాలన్నారు. అంగన్వాడీ టీచర్లను ఆశా కార్యకర్తలను ఉద్యోగులను, ప్రజలకు చైతన్యవంత పర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శిరీష, ఎంపీడీవో విజయ, డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ, ఆర్‌ఐ రాజు, మెడికల్ ఆఫీసర్,సూపర్వైజర్స్ రమాదేవి, పుష్పావతి అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



గుడుంబా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు

ప్రభుత్వ నిషేధిత గుడుంబా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పేరూరు పోలీస్‌లు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలం జగన్నాధపురం, కొప్పుసురు గ్రామాలకు చెందిన మాడుగుల సమ్మయ్య, కొగిల వెంకటేష్ బుధవారం ద్విచక్ర వాహనంపై చత్తీస్‌గడ్ నుంచి ద్విచక్ర వాహనంపై గుడుంబా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్టు తెలిపారు. వారి నుంచి 22లీటర్ల గుడుంబా, దిచక్రవాహనం స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్ చెప్పారు.

సీఎంకు ముదిరాజ్ సంఘం ధన్యవాదాలు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులకు ఆయాన మాట్లాడారు. కేబినెట్ సమావేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బీసీ కులాలను గుర్తిస్తూ ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడం, అందులో ముఖ్యంగా ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించడంతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అనారోగ్యానికి గురైన వారికి పరామర్శ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మేడారం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఇటీవల అనారోగ్యానికి గురికాగా టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారావు బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసి జగ్గారావును పరామర్శించారు. అనంతరం ములుగు జిల్లా ఏటూరునాగారం గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ వంగరి భిక్షపతి అనారోగ్యానికి గురై వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి అతన్ని పరామర్శించి ధైర్యం తెలిపారు. వైద్యులకు కూడా మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

ఐటీడీఏ ఎస్‌డీసీగా విజయకుమారి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం ఐటీడీఏ అటవీహక్కుల చట్టం, ఆర్‌ఓఎఫ్‌ఆర్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విజయ కుమారిని నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్‌డీసీ వెంకన్న స్టేషన్‌ఘణపురం ఆర్డీఓగా బదిలీ కాగా ఆయన స్థానంలో వికారబాద్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న విజయకుమారిని ఏటూరునాగారం ఐటీడీఏ ఎస్‌డీసీగా బదిలీ చేశారు. ఆమె రెండు రోజుల్లో విదుల్లో చేరనున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

ఘనంగా పోషణ పక్వాడ్ వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలొ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని మహాదేవపూర్ సీడీపీవో రాధిక ఆధ్వర్యంలో నిర్వహించినట్టు సూపర్ వైజర్ సరస్వతి తెలిపారు.పోషణ పక్వాడ్ లో భాగంగా ప్రభుత్వం అంగన్ వాడిల్లో అందిస్తున్న పోషకాహారాలను వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డీపీఏ స్వప్న, పంచాయతీ కార్యదర్శి శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



మహదేవపూర్ : మండలంలోని ఎలికేశ్వరం సీడీపీవో రాధిక ఆదేశాల మేరకు బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరా భ్యాసంతో పాటు అన్న ప్రసన్న బాలింతలకు గర్భిణులకు చిన్నపిల్లలకురక్తహీనత లేకుండా పోషకారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ రమఅంగన్వాడి టీచర్ సునీత గ్రామ కార్యదర్శి గాయత్రి, బాలింతలుకిషోర్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం చేశారు గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంక్షేమ పథకాల అమలులో పెద్ద పీట వేస్తూ మంత్రివర్గంలో 6 గ్యారంటీలను తీర్మానం చేసి మాదిగ, మాదిగ ఉప కులాలకు, మాల, మాల ఉప కులాలకు సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎస్సీలకు ఎస్ టి లకు అభివద్ధిలో దళితులను ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న సీఎంకు ధన్యవాదాలు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం



కొమరయ్య, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శనిగరం మహేష్, గోల్కొండ నాగరాజు, జిల్లా యూత్ సెక్రెటరీ అందుగుల రాజు, బండి అజయ్, నైన్ పాక యూత్ అధ్యక్షులు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ పెస్టిసైడ్స్ మండలాధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చొద్దు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పంట పొలాల రక్షణ పేరుతో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్తు తీగలను అమర్చకూడదని పస్రా ఎస్సైకమలాకర్ అన్నారు. బుధవారం మండలంలోని దుంపలగూడెం గ్రామంలో రైతులతో ఎస్ఐ కమలాకర్ మాట్లాడారు. గ్రామంలో విద్యుత్ తీగల వల్ల ఇద్దరు మృతి చెందారని, మళ్లీ అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని సూచించారు. అనంతరం శాంతిభద్రత సమస్య గురించి గ్రామ పెద్దలు రైతులు ప్రజలతో మాట్లాడి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఏదైనా నేరం జరిగితే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని కోరారు.

జడ్పీ బాలికల పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పిల్లలు బాగా చదివి వద్ధిలోకి రావాలనిచ తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మాజీ సర్పంచి శ్రీపతి బాపు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు అందజేస్తామని ప్రకటించారు. అనంతరం విద్యార్థులచే తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముగిసిన బాల కుమారస్వామి జాతర

తిరుగువారం మొక్కల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ -ములుగు

జిల్లాలోని బాల కుమారస్వామి జాతర అంగరంగ వైభవంగా ముగిసింది. కాగా జాతర అనంతరం తిరుగువారం జాతర కోసం పూజారులు ప్రత్యేక ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బాల కుమారస్వామి జాతర తిరుగు వారం సందర్భంగా దేవునిగుడి పరిసర ప్రాంతాలను పూజారులు శుభ్రం చేసి ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. పూజారి వర్గంలో ఒకరైన డాక్టర్ అల్లం అప్పయ్య దంపతులు కొబ్బరికాయలు కొట్టి దేవునికి పూజలు చేశారు. శుక్రవారం కూడా భక్తులు తిరుగువారం మొక్కులు చెల్లించుకోవాల్సిందిగా పూజార్ల సంఘం ఈ సందర్భంగా కోరారు.



గొల్ల, కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

యాదవ సంఘం నాయకుడు కిషన్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

గోళ్లకుర్మ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు యాదవ సంఘం నాయకుడు మాదరబోయిన కిషన్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనకబడిన యాదవ కుర్మలు ఆర్థికంగా అభివద్ధి చెందుతారని అన్నారు. చదువుకున్న యాదవ కుర్మ యువతకు ఉపాధి కోసం రుణాలు, ఉపాధి లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులను ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం మహదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి రమేష్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి శనిగరం శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ శక్తులతో విద్యానభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

సూరారంలో గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చల్లా శోభ తన ఇంట్లో అక్రమంగా నిషేధిత గుడుంబాని విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మంగళవారం రాత్రి ఎస్ఐ వెళ్లి ఆమె ఇంట్లో సోదా చేశారు. గుడుంబా దొరికడంతో వెంటనే స్వాధీనం చేసుకొని శోభపై కేసు నమోదు చేశారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ గ్రామ శివారులో బొమ్మపూర్ రోడ్డు వద్ద అక్రమంగా ఇసుకను నిల్వ చేసి లారీలో నింపుతున్నారని నమ్మ దగిన సమాచారం అందగా వెంటనే ఎస్సై ప్రసాద్ ఇసుక లారీ డ్రైవర్ ఓడేటి భరత్, జేసీబీ డ్రైవర్ పోతుగంటి సమ్మయ్య జేసీబీ సహాయంతో ఇసుకను లారీలోకి నింపుతున్నారు. వెంటనే భరత్, సమ్మయ్యలపై కేసు నమోదు చేసి జేసీబీ, లారీని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బుధవారం మల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో తొలితెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కమ్యూనిటీ హాల్ వద్ద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్య అతిధులు జిల్లా అధ్యక్షులు చెల్పూరు రాజకుమార్ పూలమాల వేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు, ఆషాడపు దేవందర్, జిల్లా వత్తి సంగమ్ అధ్యక్షులు చెల్పూరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జయంతి ఉత్సవాలు విజయవంతం చేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని దుంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపా ధ్యాయుల వేషధారణలో తోటి విద్యా ర్థులకు పాఠాలు బో ధించారు. ప్రధానో పాధ్యా యులుగా మహే శ్వరి, ఉపాధ్యా యులుగా విద్యార్థినీ విద్యా ర్థులు నటించి మెప్పించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు తిర ుపతయ్య మాట్లాడుతూ పాఠశాలు బోధించిన విద్యార్థులను అభి నందించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయప్ప, రవీందర్, జితేందర్, లక్ష్మీనారాయణ, శంకరయ్య, హరిసింగ్, సుప్రజా పాల్గొన్నారు.